www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 7 ఏప్రిల్ 2024
5
అన్నమయ్య



'మిట్స్'లో జాతీయ స్థాయి సింపోజియం

ప్రజాశక్తి-మదనపల్లి

మిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం వారు జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోజియంను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. ముఖ్య అతిథిగా సీనియర్ డైరెక్టర్, ఆశిష్ చద్దా, ప్రోగ్రాం, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్, ఎల్టిఐ మైండ్ట్రీ, బెంగళూరు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లేటెస్ట్ టెక్నాలజీపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి జాబ్ కావాలంటే లెర్న్, అడాప్ట్, స్కిల్ చేంజింగ్ ఎబిలిటీ అనే మూడు క్వాలిటీలు తప్పనిసరని ఆయన అన్నారు. కమ్యూనికేషన్ ప్రతి విద్యార్థికి అవసరమన్నారు. వన్ టూ వన్ కమ్యూనికేషన్ ముందుగా ప్రారంభించి, తర్వాత ఎక్కువ మందితో మాట్లాడాలని, మనకు మనమే స్కిల్స్ ను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఏదైనా రెండు ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లపై పట్టు సాధించాలని తెలిపారు. ఒకటి ట్రెడిషనల్ లాంగ్వేజ్ మరొకటి కొత్త లాంగ్వేజ్ పై పట్టు సాధించాలని అన్నారు. ప్రాంప్ట్ కంప్యూటింగ్ స్కిల్స్ పై శ్రద్ధవహించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి, డీన్ కంప్యూటర్ సైన్స్ బిబాసా చక్రవర్తి పాల్గొన్నారు.

అధికారంలోకొస్తే 'ఉక్కు' పరిశ్రమ

- ముస్లింలకు అండగా ఉంటాం
- ఎంపీగా అవినాష్‌రెడ్డి ఏమిచేశారో ప్రజలకు చెప్పాలి
- బాబాయ్ హత్యపై జగన్ మౌనం ఎందుకు?
- రెండో రోజు బస్సుయాత్రలో వైఎస్.షర్మిల

ప్రజాశక్తి-కడప

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కడపలో ఉక్కు పరిశ్రమను పూర్తి చేస్తామనిపిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల అన్నారు. శనివారం వైఎస్ఆర్ జిల్లా కడప నియోజకవర్గంలో రెండో రోజు బస్సుయాత్ర నిర్వహించారు. పెద్దదర్గా, దేవునికడప, సియస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బస్సుయాత్ర సందర్భంగా షర్మిల మాట్లాడుతూ టిడిపి, వైసిపి పాలనలో కడప స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమైపోయిందన్నారు. టిడిపి ఒకసారి, వైసిపి రెండు సార్లు శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. కడప ఎంపీగా ఉన్న వైఎస్.అవినాష్‌రెడ్డి పార్లమెంట్‌లో ఒక్క రోజు కూడాకడప ఉక్కు పరిశ్రమ గురించి మాట్లాడలేదన్నారు. తన తండ్రి రాజశేఖరరెడ్డి ఉండి ఉంటే ఎప్పుడో ఉక్కు పరిశ్రమ వచ్చేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉక్కు పరిశ్రమను నిర్మించి తీరుతామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కూడా తీసుకొస్తామని తెలిపారు. ముస్లింలను, ప్రజలను ఆదరించే వారికి అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. బిజెపి ముస్లింలకు, రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. అయినా కూడా వైసిపి, టిడిపి పార్టీలు రెండు కూడా బిజెపితో రహస్య ఒప్పందం చేసుకొని బానిసలుగా మారి రాష్ట్రానికి తీరని అన్యాయం చేశాయని విమర్శించారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి బతికి ఉంటే రాష్ట్రం ఏ విధంగా ఉండేదో ప్రజలు ఆలోచించాలని కోరారు. ఎంపీగా వైఎస్.అవినాష్‌రెడ్డి జిల్లా ప్రజలకు, జిల్లాకు ఏం చేశారని ప్రశ్నించారు. ఈ విషయంపై జిల్లా ప్రజలకు అవినాష్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. వివేకానందరెడ్డి హత్య నిందితుడికే మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. బాబాయ్ వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్‌రెడ్డిని సిబిఐ నిందితుడిగా తేల్చిందన్నారు. బాబాయ్ హత్య విషయంలో జగన్మోహన్‌రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలన్నారు. హత్యా రాజకీయాలు ప్రోత్సహించే వారికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మా నాన్న రాజశేఖర్‌రెడ్డి ముస్లింలను ఎంతగానో ప్రేమించే వారన్నారు. వారికి నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి అన్ని విధాలుగా సహాయం చేశారన్నారు. ముస్లిం పిల్లలు పెద్ద చదువులు, విదేశీ చదువులు చదువుకునేందుకు వీలు కల్పించారన్నారు. ముస్లింలకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చిన జగన్ ఒక్కటి కూడా నెరవేర్చలేదని తెలిపారు. కడప ఎంపీగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నానని చెప్పారు. నన్ను ఆదరించండి, ఆశీర్వదించండని తెలిపారు. కడప ఎంపీగా గెలిపించండి మీకు ఎప్పుడు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి, డిసిసి అధ్యక్షులు శ్రీరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, నగర అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి, ప్రొద్దుటూరు పూల నజీర్, పోట్లపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఆమర్, ఉత్తన్న, రామకృష్ణ, రాజబాబు, గాజుల భాస్కర్, లీలా శ్రీనివాస్, మైదుకూరు రఫీక్, పులివెందుల వేలూరు శ్రీనివాసరెడ్డి, కోటపాటి లక్ష్మయ్య, మధురెడ్డి, చెన్నరెడ్డి పుల్లయ్య, పాలగిరి శివ, ధ్రువకుమార్‌రెడ్డి, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీఖాన్, మహిళా నాయకులు సుజాతరెడ్డి, గోసాల దేవి, లావణ్య, శ్యామలాదేవి, సిపిఐ నాయకులు చంద్ర పాల్గొన్నారు.



బస్సు యాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న వై.ఎస్.షర్మిల



పెద్దదర్గాలో ప్రార్థనలు చేస్తున్న షర్మిల

స్వేచ్ఛాయుత ఎన్నికలకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో శాంతియుతమైన వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిష్పక్షపాత ఎన్నికలకు కృషి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పి కృష్ణారావు, జెసి ఫర్మన్ అహ్మద్ ఖాన్ లు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఓటరు జాబితాకు సంబంధించిన ఫామ్స్ పరిష్కారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, నియమావళిని అతిక్రమించిన వారిపై తీసుకున్న చర్యలు, సి విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారం, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్, తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదుపైనా, పట్టుబడిన నగదు, మద్యం, గంజాయి, వస్తువులు, మోడల్ కోడ్ ఎన్ఫోర్స్ మెంట్ స్టేటస్, ప్రివెంటివ్ యాక్షన్స్, అవసరమైన భద్రతా బలగాల సంఖ్య, ఎక్స్ సర్వీస్ మెన్, ఎక్సైజ్, ఫారెస్ట్, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ ఇతరుల అందుబాటు తదితర అంశాలలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ సమీపిస్తున్నందున ఎన్నికల సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఈనెల 15 లోపు పెండింగ్ ఫామ్స్‌ను పరిష్క రించాలన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో పటిష్టంగా అమలు పరచాలని, సి విజిల్ ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్‌ను మరొకసారి పరిశీలించి పక్కాగా నివేదిక రూపొందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపాల్సిన నివేదికలను ఎలాంటి పొరపాట్లు లేకుండా పక్కాగా రూపొందించి రోజూ క్రమం తప్పకుండా పంపించాలని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నగదు, బంగారు, వెండి, మద్యం, గంజాయి, వస్తువుల రవాణాలపై డేగ కన్నుతో పరిశీలన చేస్తున్నామని ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఎవ్వరు అతిక్రమించకూడదని తెలిపారు. జిల్లావ్యాప్తంగా, రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో నిఘాను పటిష్టవంతం చేశామన్నారు. ఎవరైనా తమ పరిధి దాటి ఉల్లంఘనకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన విధంగా కట్టుదిట్టమైన భద్రత కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అడిషనల్ ఎస్పి రాజ్ కమల్, డిఆర్ఒ సత్యనారాయణ రావు, జిల్లా నోడల్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, చిత్రంలో ఎస్పి కృష్ణారావు

ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి

రానున్న సాధారణ, ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందు కు ఎన్నికల నియమావళిని తూచా తప్పక పాటించాలని కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ వివిధ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. శనివారం కలెక్టరేట్లోని మినీ విసి హాల్‌లో 2024 సాధారణ ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలు అత్యంత ప్రాధా న్యతతో కూడినవని ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ చిత్తశుద్ధితో, భాధ్యతా యుతంగా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఎన్నికల విధుల నిర్వ హణకు ఎలాంటి కొరత లేకుండా సిబ్బందిని సంసిద్ధం చేశామన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తన నియ మావళిని పటిష్టంగా అమలుపరిచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు రాజకీయ పార్టీలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనకుండా రాజకీయ పార్టీల నాయకులు తెలియజేయాలని, ఎక్కడైనా వాలంటీర్లు పాల్గొంటే తమ దృష్టికి తీసుకురావాలని, వారిపై చర్యలు తీసుకుంటామని వివరించారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమాలని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. సి విజిల్ ద్వారా అందిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో తప్పనిసరిగా పరిష్కరిం చాలన్నారు. ఎస్.ఎస్.టి, వి.ఎస్.టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలుపరిచేలా కృషి చేయాలన్నారు. వివిధ అంశాలలో కలెక్టర్ తగు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఆర్‌డిఒలు పాల్గొన్నారు.

గ్రామీణ మహిళలకు ఉచిత శిక్షణ తరగతులు

ప్రజాశక్తి- రాయచోటి

కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్, బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, ఎంబ్రాయిడరి, ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌లపై గ్రామీణ మహిళలకు (అన్నమయ్య , కడప జిల్లాల) ఈనెల 22 నుంచి 30 రోజుల పాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు బ్యాంకు డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయస్సు కల్గిన గ్రామీణ నిరుద్యోగ మహిళలపై శిక్షణా కార్యక్రమాలకు అర్హులున్నారు. గ్రామీణ ప్రాంతాల మహిళలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే వారికి ఉచిత వసతి, భోజన సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని అర్హులైన నిరుద్యోగ మహిళలు ఉచిత శిక్షణ తరగతుల కోసం తమ ఆధార్‌కార్డు, రేషన్‌కార్డులతో కడపలోని కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థకు వెళ్లి రిజిస్టర్ చేసుకోవచ్చున్నారు. మరిన్ని వివరాల కోసం 9440905478, 9985606866, 944093302లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఐఎన్‌టిఎస్‌ఒలో 'శ్రీచైతన్య' విద్యార్థుల ప్రతిభ



బహుమతులతో విద్యార్థులు

ప్రజాశక్తి- రాయచోటి

స్థానిక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఐఎన్‌టిఎస్‌ఒలో అనూహ్య ఫలితాలు సాధించి వివిధ విభా గాల్లో అత్యుత్తమ బహు మతులు సాధించారని కడప డివిజన్ ఎజిఎం డి.రమణయ్య శనివారం తెలిపారు. 3 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఐఎన్‌టిఎస్ఒ విధానంలో ఆంగ్లం, గణితం, సైన్స్, జనరల్ నాలెడ్జ్ విభాగాల్లో నిర్వహించిన పరీక్షాఫలితాల్లో రాయచోటి విద్యార్థులు తిరుగులేని విజయాలను సాధించి ల్యాప్ టాప్‌లు, ట్యాబులు మెడల్స్‌తోబాటు వివిధరకాల బహుమతులు కైవసం చేసుకున్నారన్నారు. ఆర్ఐపి మహబూబ్ బాషా పిల్లల తల్లిదండ్రులతో కలిసి విజేతలకు మెడల్స్ తోబాటు బహు మతులు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలు రూపొందించిన వివిధ అకాడమిక్ ప్రోగ్రామ్స్ మైక్రోలెవెల్ టీచింగ్ తోబాటు అంకిత భావంతోపనిచేసే అధ్యాపకులే ఇంతటి ఉత్తమ ఫలితాలకు ముఖ్యకారణమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.నాగ నరేంద్ర, డీన్ అల్లాబక్ష, వైస్ ప్రిన్సిపల్ కె.జీవానందం ఎ.ఒ వెంకట్రాజు,సి బ్యాచ్ ఇన్‌ఛార్జి కిరణ్, ప్రైమరీ ఇన్‌ఛార్జి నస్రీన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజగోపురానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్



విరాళం అందజేస్తున్న రావూరు శ్రీనివాసులు

నిర్మాణంలో ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం రాజగోపుర నిర్మాణానికి రావూరు శ్రీనివాసులు, శిరీష దంపతులు రూ.1,116 విరాళంగా అందజేశారు. శనివారం శ్రీలక్ష్మీనరసింహ స్వామిని వారు దర్శించు కున్నారు. ఆలయ ధర్మకర్తలు వారిని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ తన తల్లిదండ్రులు గోపాలయ్య, ప్రభావతమ్మ జ్ఞాపకార్థం రాజగోపురం నిర్మాణానికి విరాళం అందించానని తెలిపారు. దాతలను ధర్మకర్తలు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య తనయుడు వీర పవన్ కుమార్ స్వామి వారిని దర్శించుకుని రాజ గోపుర నిర్మాణం పనులు పరిశీలించి నిర్మాణానికి తమ వంతు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కె.ఎస్ నరసింహ, ఎం.ఎల్.నరసయ్య, పూల హరి పాల్గొన్నారు.

రాజంపేట అన్నమాచార్యలో గెస్ట్ లెక్చర్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. స్మార్ట్ ఎలక్ట్రిక్ గ్రిడ్ అను పేరిట ప్రారంభమైన గెస్ట్ లెక్చర్‌కు గోవా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మిక్కిలి సురేష్ కుమార్ రీసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఇందులో బేసిక్ కాన్సెప్ట్స్ ఆఫ్ స్మార్ట్ ఎలక్ట్రిక్ గ్రిడ్, విజన్ ఆఫ్ స్మార్ట్ ఎలక్ట్రిక్ గ్రిడ్, పాస్ట్, ప్రజెంట్, ఫ్యూచర్ గ్రిడ్ ఆర్కిటెక్చర్, కన్వెన్షనల్ అండ్ స్మార్ట్ గ్రిడ్, కేటగరైజేషన్ ఆఫ్ ఈవీస్, ఈవీ ఛార్జింగ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, చార్జింగ్ లొకేషన్స్, ఫేమ్ ఇండియా స్కీమ్ అను అంశాలు గురించి తృతీయ సంవత్సరం విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. చివరగా అధ్యాపక బృందానికి, పరిశోధన పరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఇటువంటి కార్యక్రమాలు వలన పొందిన మేధస్సును ఉపయో గించుకొని విద్యార్థులు పరిశోధనలవైపు అడుగులు వేయాలని ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.పద్మలలిత పిలుపునిచ్చారు.

'మతతత్వ బిజెపిని తరిమికొట్టాలి'



సమావేశంలో మాట్లాడుతున్న విశ్వనాథనాయక్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మతతత్వ బిజెపి పార్టీని తరిమికొట్టి ఇండియా వేదికను గెలిపించాలని సిపిఐ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి బుకే విశ్వనాథ నాయక్ కోరారు. ఇండియా కూటమి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా విశ్వనాథ నాయక్‌ను ప్రకటించిన నేపథ్యంలో రాజంపేట ఎఐటియుసి కార్యాల యంలో శనివారం వామపక్ష నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలో కుల, మత, వర్గ, ప్రాంతీయ భేదాలు చూపుతూ ఆంగ్లేయుల బాటలో కుల, మత, వర్గాలుగా విభజించి పాలిస్తోందని ఆరోపించారు. కార్పొరేటర్లను పెంచి పోషిస్తూ పేద, మధ్యతరగతి వర్గాలను, వారి సంక్షేమాన్ని గాలికి వదిలే సిందన్నారు. లౌకిక ప్రజాస్వామ్య పీడితులు నుంచి దేశాన్ని రక్షించు కోవాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గం పెత్తందార్ల చేతిలో నలిగిపోయిందని, నాయకుల అధికార దాహానికి అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి 43 మంది జల సమాధి అయ్యారని విమర్శించారు. వరద బాధితులకు నేటికీ సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన పాపాన పోలేదని ఆవేదన చెందారు. వైద్య కళాశాల మదనపల్లికి తరలిపోవడం వెనుక రాజంపేట పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరి అద్దం పడుతోందని అన్నారు. పేద కుటుంబం నుంచి వచ్చిన తాను ప్రజల కష్టసుఖాలను అవలోకనం చేసుకోగలనని తెలిపారు. తనను గెలిపిస్తే నియోజకవర్గ ప్రజల గలాన్ని చట్టసభలలో వినిపిస్తానని, నియోజ కవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవికుమార్, రాజంపేట సిపిఐ ఏరియా కార్యదర్శి కార్యదర్శిఎమ్మెస్ రాయుడు, సహాయ కార్యదర్శి శివరామకృష్ణదేవరా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఇ.సికిందర్, సిపిఐ రైల్వేకోడూరు ఏరియా కార్యదర్శి సి.చిన్నయ్య, సిపిఐ నాయకులు నాగేశ్వరావు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహ కలం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-మదనపల్లి

వాల్మీకి మహర్షి విగ్రహ కలం ధ్వంసం చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం కొనకొండ గ్రామంలో వాల్మీకి విగ్రహ కలాన్ని ధ్వంసం చేసినందుకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపు మేరకు స్థానిక చిత్తూరు బస్టాండ్ వాల్మీకి సర్కిల్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి విగ్రహ కలాన్ని ధ్వంసం చేసిన దుండగులకు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సద్దలు జయసింహ మదనపల్లి టౌన్ 34వ వార్డు అధ్యక్షుడు కల్చర్ల నరసింహులు, 4వ వార్డు అధ్యక్షులు నారాయణ, పారేసిపల్లి సహదేవ, మారుతీ నగర్ నాగరాజా, అరవనిర్మలమ్మ, కృపాపురం రామప్ప, మురన్నగారి వెంకటరమణ, రాజు, సాంబ, బగ్గిరి దేవా, వాల్మీలకులు పాల్గొన్నారు



వాల్మీకి విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

వైసిపి మాయ మాటలు నమ్మొద్దు

ప్రజాశక్తి-రాయచోటి

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయమాటలు నమ్మొద్దని మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంట్ మహా కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని కల్యాణ మండపంలో రాయచోటి టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఏర్పాటు చేసిన టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా సమయంలో బిజెపి పార్టీ దేశవ్యాప్తంగా అండగా ఉందన్నారు. టిడిపి, జనసేన పార్టీలు బిజెపితో పొత్తు పెట్టుకోవడంతో ముస్లిములకు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, ఎవరీ మాటలూ నమ్మొదని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో వైసిపి నాయకులు టిడిపిపై బురద చల్లే కార్యక్రమాన్ని చేపట్టడం సరికాదన్నారు. పీలేరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి కులాలమధ్య చిచ్చు పెడుతందని విమ ర్శించారు. రాయచోటి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మంటపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న శ్రీకాం త్‌రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, మాజీ మార్కెట్ చైర్మన్ చెన్నూర్ అన్వర్ బాషా, మాజీ కోఆప్షన్ సభ్యులు సల్లవుద్దిన్, మాజీ జడ్‌పి టిసి సభ్యులు నర్సారెడ్డి, మైనార్టీలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర సహకారంతోనే రాష్ట్రం అభివృద్ధి

ప్రజాశక్తి-మదనపల్లి

పీఎం నరేంద్ర మోడీ సహకారంతో దేశం అభివృద్ధి చెందు తోందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ తెలిపారు. మదనపల్లి సొసైటీ కాలనీ బిజెపి కార్యాలయంలో ఆయన బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ప్రజల కోసం కేంద్రం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందన్నారు. రైతులకు కిసాన్ యోజన నిధులు, జాతీయ రహదారులు, పేదల కోసం అనేక సంక్షేమ పథ కాలను ప్రవేశపెట్టిందన్నారు. యూనివర్సిటీలు, కేంద్ర విశ్వవిద్యాయాలు, జాతీయ రహదారులు వంటి అనేక సంక్షేమ పథకాలే కాకుండే దేశాన్ని అగ్రగామిగా నిలిపిందన్నారు. రాష్ట్రంలో వైసిపి అవినీతి, అరాచక పాలన తాండవిస్తోందన్నారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎల్లంపల్లి ప్రశాంత్, జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, చల్లపల్లి నరసింహారెడ్డి, పట్టణాధ్యక్షులు రవికుమార్, జర్మన్ రాజు పాల్గొన్నారు

అరాచక ప్రభుత్వాన్ని సాగనంపండి

ప్రజాశక్తి-మదనపల్లి

అరాచక వైసిపి పార్టీని సాగనంపాలని మదనపల్లి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి షాజన్‌బాషా అన్నారు. శనివారం స్థానిక ఒకటో వార్డు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి మహిళలను ఓట్ల బెట్టించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ రాష్ట్రంలో ఐదు సంవత్సరాలు ప్రకృతి వనరులను దోచుకున్నారని అన్నారు. ప్రశ్నించే వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపారని గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టి వైసిపి నాయకులు మాత్రం అభివృద్ధి పథంలో పయనిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. పట్టణంలో మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో నేను శాసనసభ్యుడుగా ఉన్నప్పుడు వేసిన రోడ్లు కాలువలే నేటికీ దర్శనమిస్తున్నాయన్నారు. అటు తర్వాత వచ్చిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు అభివృద్ధి మాట మార్చారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్ మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ నాగేంద్ర సువర్ణ ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకుడు ఎస్ఎ.మస్తాన్, ఎస్ఎం రఫీ రఫీ, పఠాన్ ఖాదర్ ఖాన్, కట్లు మండి రాజారెడ్డి, సిద్ధప్ప, నీలకంఠ, దొరస్వామి నాయుడు, వెంకటరమణారెడ్డి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న ఖాదర్‌బాషా

వంద మందికి రంజాన్ తోఫా

ప్రజాశక్తి - రాయచోటి : పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో పట్టణం పరిధిలో మసపేటలో మానవత ఉపాధ్యక్షులు గాండ్లపెంట ఖాదర్ బాషా అధ్వర్యంలో 100 మందికి పైగా రంజాన్ తొఫా కార్యక్ర మాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మానవత అధ్యక్షులు చింతంరెడ్డి వెంకట్రామి రెడ్డి, చైర్మన్ ఆరమాటి శివగంగిరెడ్డి, కేంద్ర కమిటీ సభ్యులు సహదేవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మానందంరెడ్డి, కో-చైర్మన్ షకీల్, మాజీ అధ్యక్షులు గుండ్లూరు వెంకటేష్, నూర్ బాషా స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొండూరు షఫీ, మానవత సభ్యులు బిఎ.నాగయ్య, శ్రీధర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా హాజరైన వారితో కలిసి సంచుల ఖాదర్ బాషా రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా మానవతా సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యక్షులు ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో రంజాన్ తోఫా కార్యక్రమాన్ని పంపిణీ చేయడం చాలా హర్షిణియమన్నారు. రంజాన్ తోఫా కార్యక్రమానికి సహకరించిన వంటేరు రెడ్డి మోహన్, గాండ్లపెంట హిదాయుతుల్లా, మన్నూరు మహబూబ్ పీర్, జూల్లు పల్లి, ఖాదర్‌బాషా, మానవత సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

అక్రమార్కులు!

ప్రజా'దృష్టి'

ఇసుక అక్రమ రవాణా ఆగడం లేదు. జిల్లా జీవనాడైన పెన్నా నదిలో నీటి వనరుల జాడ తగ్గడం ఇసుకాసురులకు వరంగా మారింది. ఫలితంగా పర్యావరణ అనుమతులు లేని ఇసుక క్వారీల నుంచి సైతం ఇసుక అక్రమ రవాణా సాగు తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలకు సమీపంలోని పెన్నానది నుంచి ఇసుక అక్రమ రవాణాకు ఎదురు లేకుండా పోయింది. వేసవి సీజన్ కావడంతో భవన నిర్మాణ పనులు ఊపందుకోవడంతో ఇసుక అక్రమ రవాణాకు హద్దు లేకుండా పోయింది. నాలుగేళ్లుగా ఇసుక అక్రమ రవాణాకు హద్దు లేకుండా పోతోంది. తాజాగా మరోసారి వేసవి సీజన్ రావడం, పెన్నానదిలో నీటి వనరులు అడుగంటిన నేపథ్యంలో ఇసుకాసురులు దోపిడీకి లాకులెత్తారు. మూడేళ్ల కిందట అన్నమయ్య రిజర్వాయర్ కట్టకొట్టుకుపోవడానికి ఇసుక మాఫియాయే కారణమనే ఆరోపణలు ఉవ్వెత్తిన ఎగిసిన సంగతి తెలిసిందే. తాజాగా సిద్ధవటం మండలంలోని కమ్మపాలెంలో నిల్వ చేసిన ఇసుక డంప్ నుంచి భారీగా తరలిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఒంటిమిట్ట పెన్నా తీరం నుంచి జంగాలపల్లి మీదుగా ఇసుక తరలిస్తుండడంపై గ్రామీణులు నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఇదేతరహాలో ప్రతి ఏటా ఇసుక అక్రమ రవాణా సాగిపోతోంది. ఇసుక క్వారీల్లో సైతం ప్రభుత్వం నిర్దేశిత పారామీటర్ల ప్రకారం ఇసుకను తవ్వాల్సి ఉండగా, ఇష్టానుసారంగా జెసిబిల సహాయంతో తవ్వుకోవడం కనిపిస్తోంది. దీనిపై మైనింగ్ అధికారులను ఆరా తీస్తే నీళ్ల నములు తుండడం గమనార్హం. అక్రమ రవాణాను ఆపడానికి సైతం ఎటువంటి చర్యలు తీసుకోలేని దుస్థితికి జారి పోవడం ఆందోళనకరం. అక్రమార్కుల స్వార్థానికి భవిష్యత్ తరాలను బలిపెట్టడం శ్రేయస్కరం కాదని పలువురు మేధావులు, రిటైర్డు జడ్జిలు మొదలుకుని ఇంటలెక్చువల్స్ వాపోతున్నప్పటికీ పాలకుల్లో చలనం లేకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఇసుక అక్రమ రవాణా విషయంలో పాలక, ప్రతిపక్ష పార్టీల నాయకులు కుమ్మక్కై ప్రకృతి సంపదను ఇష్టానుసారంగా దోచుకోవడం హేయనీయం. అక్రమార్కులు చెన్నయ్, బెంగళూరు నగరాలకు ఇసుకను తరలిస్తున్నారు. మెట్రోపాలిటన్ నగరాల్లో పెద్దపెద్ద డంప్‌లను ఏర్పాటు చేసి, ఒక్కో టిప్పర్‌ను సుమారు రూ.50 వేల చొప్పున బహిరంగంగానే విక్రయాలు సాగించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రతిరోజూ రాత్రివేళల్లో వందలాది టిప్పర్లలో చెన్నయ్, బెంగళూరుతోపాటు సరిహద్దు జిల్లాలైన కర్నూలు, అనంతపురం పట్టణాలకు ఇసుకను తరలిస్తూ కోట్లాది రూపాయల్ని దోచుకుంటున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా బంగారంతో సమానమైన ఇసుక వనరుల్ని పద్ధతి ప్రకారం ఉపయో గించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

రంజాన్ వేళలు



ఇఫ్తార్ ఆదివారం (సా)	షహరీ సోమవారం (ఉ)
6.31	4.52



ఇంటింటి ప్రచారంలో వైసిపి నాయకులు

రాష్ట్రాభివృద్ధి సిఎం జగన్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి-కలకడ

రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మాజీ జడ్‌పిటిసి శివానందరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీలోని ఆంజనేయవడ్డిపల్లి, పోతువారిపల్లిలో మాజీ జడ్‌పిటిసి సభ్యులు శివానంద రెడ్డి గడపగడపకు వెళ్లి జగన్‌మోహన్‌రెడ్డి మరొక అవకాశం ఇవ్వాలని, రాజంపేట పార్లమెంటు అభ్యర్థి పి.వి.మిథున్‌రెడ్డి, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి రవి కు మార్, పార్టీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్య క్షులు వెంకటరమణారెడ్డి, వైసిపి నాయకులు రవికుమార్, కుమార్‌రెడ్డి, అంజన్ కుమార్, మల్లికార్జున, చిన్నప్పనాయుడు, గోపాల్, ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

టిడిపి అధికార ప్రతినిధిగా గంగాధర నాయుడు

ప్రజాశక్తి-రామాపురం



రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధిగా రామాపురం మండలం రాచపల్లి పంచాయతీ బీడవాండ్ల పల్లెకు చెందిన గురిగింజకుంట గంగా ధర నాయుడు ఎంపికయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు జగన్మోహన్‌రాజు, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామచిన్నబాబు, తాను తెలుగు దేశం పార్టీలో తాను క్రియాశీలకంగా ఉండడంతో తెలుగుదేశం పార్టీ తనను గుర్తించి తనకు ఈ పదవి ఇవ్వడం సంతోషమన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు.




కేంద్రబలగాలతో కవాతు నిర్వహిస్తున్న సిఐ

కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బి.కొత్తకోట సర్కిల్ సిఐ నేతృత్వంలో కేంద్ర బలగాలతో కలిసి శనివారం బి.కొత్తకోట పోలీసులు పట్టణంలో కవాతు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిఐ సూర్యనారాయణ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసుశాఖ సిద్ధంగా ఉందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగే ఎటువంటి చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. పట్టణంలోని బిసి కాలనీ నుంచి దిగువ బస్టాండ్ జ్యోతి చౌక్, పిటిఎం రోడ్డు, రంగ సముద్రం రోడ్డు, నాలుగు రోడ్ల దిగువ బస్టాండ్, గట్టుపంచాయతీ గట్టు గ్రామం కూడలిలో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ సూర్యనారాయణ, ఎస్ఐ భక్తవత్సలం, హెడ్ కానిస్టేబుల్ రవి నాయక్, నాగరాజ్ గౌడ్, మారుతిరెడ్డి, రామాంజులు, కానిస్టేబుల్ అంబ్రిష్, శేఖర్, నాగేంద్ర, సురేంద్ర, విశ్వనాథ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎడిఇ జీవన్‌కుమార్

లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం

- నూతన కెపాసిటర్ ఏర్పాటు

ప్రజాశక్తి-రామసముద్రం

లోవోల్టేజ్ తక్కువ లోడ్ కారణంగా విద్యుత్ కోతలు పెరుగుతు న్నాయని గుర్తించిన విద్యుత్ శాఖ అధికారులు శనివారం చెంబకూరు పరిధిలోని సబ్ స్టేషన్‌లో ఆపరేషన్ ఎడిఇ జీవన్‌కుమార్, ట్రాన్స్‌ఫార్మర్ ఇఇ, రిబ్బన్ 3.15 ఎంవిఎ నుంచి 5 ఎంవిఎ కెపాసిటర్ కలిగిన నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇకపై నూతన ట్రాన్స్‌ఫార్మర్ వలన లోవోల్టేజ్ సమస్య నుంచి బయటపడతామని కావలసిన లోడ్ రైతులకు అందచేయవచ్చునని ధీమా వ్యక్తం చేశారు. చెంబకూరు సబ్ స్టేషన్ పరిధిలోని కాప్పల్లి, కొత్తూరు, చెంబకూరు రూరల్, పాయిదొడ్డి, నారినానిపల్లి పీడర్ల వ్యవసాయానికి కావలసిన నాణ్యమైన విద్యుత్ అందించబడునని తెలిపారు. కార్యక్రమంలో ఎఇ మస్తాన్‌వలి, ప్రొడక్షన్ ఎఇ అజయ్‌బాబు, లైన్‌మెన్ దామోదర నాయుడు, దస్తగిరి ఆపరేటర్ అనిల్, శంకర్, పాల్యూన నాయుడు, చలపతి, చంద్‌బాషా, వాసు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం

ప్రజాశక్తి-పీలేరు

క్రీడలు మన శరీరక, మానసిక వికాసానికి ఎంతో తోడ్పడతాయని శ్రీ భువన విద్యాలయం ప్రిన్సిపాల్ గుణలక్ష్మి తెలిపారు. శనివారం పీలేరు - చిత్తూరు మార్గంలోని శ్రీ భువన విద్యాలయంలో పీలేరు ఇన్విన్సిబుల్ ఆఫ్ క్రికెట్ కోచింగ్ సెంటరును రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తమ పాఠశాల ఆవరణలో క్రికెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. క్రికెట్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు నాగరాజ, శ్రీధర్, లాలా మాట్లాడుతూ పీలేరులో ప్రొఫెషనల్ కోచ్ ల చేత అత్యుత్తమ సౌకర్యాలతో క్రికెట్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పీలేరు ప్రాంత క్రీడా కారులను రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొనేలా తర్ఫీదు ఇవ్వడం తమ ప్రత్యేకత అని తెలిపారు. ఈ క్యాంప్ ఉదయం 6.30 నుండి 8 గంటల వరకు, సాయంత్రం 4.30 నుండి 6.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. శ్రీ భువన విద్యాలయం క్రీడా మైదానంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అనుమతించిన విద్యాలయం చైర్మన్ ఉమా రమాదేవికి కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణ నమోదు ఇతర వివరాలకు 7670933499 సెల్ నెంబరుకు సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు భరత్, షాహిద్, బాను, పీడీలు చంద్రమౌళి, కిషోర్, నరేష్, నరేంద్ర, ప్రదీప్, క్రీడాకారులు పాల్గొన్నారు.



శిబిరాన్ని ప్రారంభిస్తున్న శ్రీ భువన విద్యాలయం ప్రిన్సిపల్ గుణలక్ష్మి

అవినీతి పాలనకు అంతిమ గడియలు : 'నల్లారి'

ప్రజాశక్తి-కలకడ

అవినీతి పాలనకు అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయని పీలేరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ ఎర్రయ్యగారిపల్లి తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి కొద్దిరోజుల్లో ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అరాచకాలు, అవి నీతిపనులు, దుర్మార్గపుచర్యలు, ప్రజలు చూస్తున్నారని వాటిని తిప్పి కొట్టడానికి ప్రజలు ఎదురు చూస్తున్నట్లు విమర్శించారు. బస్సు యాత్రలు, సమావేశాలకు ఆర్‌టిసి బస్సులను వాడుకోవడం ప్రజలకు, ప్రయాణికులకు పలు రకాలుగా ఇబ్బందులు పెట్టడం గమనించి వచ్చేఎన్నికలలో జగన్‌ను ఇంటిదారి పట్టించడం ఖాయమని పలికారు. నిత్యవసర వస్తువుల సరుకుల ధరలు పెంచి ప్రజలను మభ్యపెట్టి నవరత్నాల పథకాలతో ప్రజలను మోసం తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మద్దిపట్ల సూర్యప్రకాష్ నాయు



ఎన్నికల ప్రచారంలో నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

డు, మల్లారపు రవి ప్రకాష్ నాయుడు, మాజీ జడ్‌పిటిసి తిరుపతి నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మద్దిపట్ల వెంకటరమణ నాయుడు, దగ్గుపాటి వెంకటే శ్వరరావు, సర్పంచ్‌లు విశ్వనాథనాయుడు, వెంకటరమణ, మాజీ సర్పంచ్ త్యాగరాజు, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

నగర పంచాయతీ భవన నిర్మాణానికి తొలగిన అడ్డంకి

- కమిషనర్ పి.ఆర్.మనోహర్ వెల్లడి



నగర పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి అడ్డుగా ఉన్న పాలసేకరణ కేంద్రం

ప్రజాశక్తి- బి. కొత్తకోట

ఎట్టకేలకు బి.కొత్తకోట నగర పంచాయతీ భవన నిర్మాణానికి అడ్డంగా ఉన్న పాలసేకరణ కేంద్రం ఖాళీ చేసినట్లు నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్.మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ భవనం నిర్మాణానికి పాల సేకరణ కేంద్రం అడ్డుగా ఉందని ఇటీవల ప్రజాశక్తిలో దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉన్నతాధికారుల అనుమతులతో నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. నోటీసులకు స్పందించక పోవడంతో పాల సేకరణ కేంద్రానికి నీటి సరఫరా నిలిపివేశామని చెప్పారు. విద్యుత్ సరఫరా కుడా నిలిపివేస్తామని కమిషనర్ తెలపడంతో చేసేదేమీ లేక పాల సేకరణ కేంద్రం ఖాళీ చేశారని పేర్కొన్నారు. ఉన్నతాధికారులకు విషయం తెలిపాం, ఎన్నికలు ముగిసిన వెంటనే నూతన భవనం నిర్మాణం కోసం నివేదికలు పంపుతామని కమిషనర్ పేర్కొన్నారు.

ఓటింగ్ శాతాన్ని పెంచాలి : తహశీల్దార్

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని పుల్లంపేట కూడలిలో శనివారం తహశీల్దార్ వెంకటనారాయణ , ఎంపిడిఒ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలు ఓటు హక్కుని వినియోగించుకోవాలని ఓటింగ్ శాతం పెంచాలని తెలిపారు. ఓటు హక్కు వినియోగం, విలువలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. భారత రాజ్యాంగం ప్రజలకు విలువైన ఆయుధాన్ని ఇచ్చిందని అదే ఓటు హక్కు అని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని, వివిధ స్థాయిలలో జరిగే ఎన్నికల్లో నిస్పాక్షపాతంగా, నిజాయితీగా, ఓటు హక్కును ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఓటరు చైతన్యమే ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలని, ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 85 సంవత్స రాలు పైబడి మంచం బాట పట్టిన ఓటరుకు ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం భారత ఎన్నికల సంఘం కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ నవీన్ కుమార్, విఆర్ఒ సోమశేఖర్‌రెడ్డి, శీను, అంగన్వాడీ సూపర్వైజర్లు నిర్మల, జయలక్ష్మి, మణెమ్మ, సిబ్బంది శ్రీలక్ష్మి, వనజ కుమారి, వెలుగు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విలువైన ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని తహశీల్దార్ ఖాతిజున్ కుబ్రా



వాల్మీకిపురం :అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ, పోలీస్ సిబ్బంది

అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి గాంధీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, గాంధీబస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన విలువైన ఓటును అమ్ము కోకుండా నిజాయితీగా ఓటు వేయాలన్నారు. ఓటును వజ్రాయుధంలా ఉపయోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు అండగా నిలవాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గొడవల్లో ఇరుక్కోవద్దని ఎస్ఐ నాగేశ్వర రావు సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ ఫిరోజ్ ఖాన్, ఎఒ హేమలత, జెఇ రామచంద్ర, ఆర్ఐ శశికళ, రెవెన్యూ సిబ్బంది సోహిల్, రాజశేఖర్, నాగార్జున, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి గెలుపునకు సహకరించండి : 'మండిపల్లి'



నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-గాలివీడు

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి టిడిపి గెలుపునకు సహకరించాలని రాయచోటి అసెంబ్లీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని 17 గ్రామాలలో టిడిపి కార్యకర్తలు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి సభ్యులతో సమావేశం నిర్వహించారు. తూముకుంట, గోపనపల్లిలో వైసిపి వర్గీయులు టిడిపి పార్టీలో చేర్చుకున్నారు. వెలిగల్లు, తూముకుంట , గరుగుపల్లి, నూలువీడు, ప్యారంపల్లి, గోపనపల్లి, గోరాన్‌చెరువు, గొట్టివీడు వివిధ గ్రామాల్లోని కార్య కర్తలు, నాయకులతో సమావేశమయ్యారు. పేరంపల్లి, రెడ్డివారిపల్లెలోని గీదర ఈశ్వర్ రెడ్డి నివాసంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడి టిడిపికి మద్దతు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల వారికి గుర్తించుకొని వారికి సము చిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ, వార్డు మండల టిడిపి నాయ కులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, టిడిపి ప్రతినిధులు ఉన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం :'ముక్కా'

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

వైసిపి పాలనలో రైల్వే కోడూరు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గానికి జరిగిన అన్యాయాన్ని సహించలేక ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చానని, కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్‌ను గెలిపించినట్లయితే అభివృద్ధి ఏంటో చూపిస్తానని హామీనిచ్చారు. అనంతరం నాగేంద్ర మాట్లాడుతూ కూటమి పార్టీలలోని కార్యకర్తలు, నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌ను గెలిపించేందుకు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని అన్నారు. సోమవారం చిట్వేలి మండలం రాజుగుంట నుంచి ఉమ్మడి అభ్యర్థి శ్రీధర్‌తో కలిసి ప్రచారం ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కట్టా గుండయ్య, గడికోట సుబ్బరాయుడు, గునిపాటి



మాట్లాడుతున్న ముక్కా రూపానందరెడ్డి

చెన్నరాయుడు, చంద్రమోహన్, జనసేన నాయకులు జోగినేని మణి, వెంకటేష్, సర్పంచ్ సంయుక్త, జ్యోతి, సభాపతి పాల్గొన్నారు.



శ్రీకాంత్‌రెడ్డికి హారతి ఇస్తున్న మహిళ

ఇంటింటి ప్రచారంలో 'గడికోట'

ప్రజాశక్తి-చిన్నమండెం

మండలంలోని కేశపురం గ్రామంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మాజీ జడ్‌పి వైస్ చైర్మన్ దేవనాథరెడ్డితో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. దేవళంపేట, కేసాపురం, ముండ్లవారికోట, సదలగుట్టపల్లిలలో పర్యటించి వైసిపి ప్రభుత్వానికి మరోమారు అండగా నిలవాలని స్థానిక ప్రజలను కోరారు. అభివృద్ధి సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే జగన్ మరోమారు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. అక్కచెల్లెమ్మలకు అన్ని దశలలోనూ అండగా నిలిచి వైసిపి ప్రభు త్వానికి ఆదరించాలని కోరారు. అనంతరం దేవగుడిపలె, కురవపల్లి, జిల్లా వాండ్లపల్లి, కొండమూల, బాపూజీనగర్‌కాలనీలో అభిమానులు, కార్యకర్తలతో నాయకులతో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రమణ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం : 'దాసిరిపల్లి'

ప్రజాశక్తి-ములకలచెరువు

తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని తంబళ్లపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దాసిరిపల్లి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలో కోనేటివారిపల్లి పంచాయతీ పరిధిలోని ఏసు వారిపల్లి, దాసెట్టివారిపల్లి, ఏడుమడకలవారిపల్లి రాయపువారిపల్లి, తంబలవారిపల్లి గ్రామాల్లో నిర్వహించిన బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రంలో దౌర్జన్యలు, భూ దోపిడీలు పెరిగిపోయాయని అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో టిడిపి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధ, రాజంపేట పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రగుడి సురేష్, మాజీ జడ్‌పిటిసి కువైట్ శంకర్, తంబళ్లపల్లి నియోజకవర్గం బిసిసెల్ కన్వీనర్ చెన్నకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కె.వి.రమణ, మాజీ ఎంపిటిసిలు అడవి చెరువు రమణారెడ్డి, వెంకట సిద్ధయ్య, బూత్ క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



జయచంద్రారెడ్డికి స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ అబ్దుల్‌జహీర్

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

ప్రజాశక్తి-నందలూరు

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్ఐ అబ్దుల్ జహీర్ పేర్కొన్నారు. శనివారం ఎస్‌పి కృష్ణారావు, రాజంపేట డిఎస్‌పి చైతన్య ఆదేశాల మేరకు రానున్న ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి మండల పరిధిలోని ఈదరపల్లి గ్రామంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడానికి అందరూ పోలీసులకు సహకరించాలని తెలిపారు. గ్రామంలో ఎటువంటి ఘర్షణలు జరిగిన కేసు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.



ఆర్‌ఒ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంఇఒ

ఆర్‌ఒ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాబార్డ్ నిధులతో శనివారం ఎంఇఒ-2 నాగ తిరుమలరావు, ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆర్‌ఒ ప్లాంట్‌ను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛమైన ఆహారం, స్వచ్ఛమైన నీటిని తాగాలని ఉద్దేశంతో విద్యార్థులకు నాబార్డు నిధులతో ఆర్‌ఒ ప్లాంట్‌ను ప్రారంభించడం జరిగిందని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకుని వస్తే ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. వేసవికాలంలో విద్యార్థులకు పాఠ శాలలో సరైన వసతులు కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో పీడీ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న యువకులు శనివారం రక్తనిధిలో రక్తదానం చేశారు. దళితుల ఆశా జ్యోతి, స్వాతంత్ర్య సమరయోధులు, గొప్ప రాజకీయ వేత్త, మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్ర పటానికి డాక్టర్ వైయస్‌ఆర్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వైయస్‌ఆర్ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి, పథాలజీ హెచ్‌ఒడి డాక్టర్ వరలక్ష్మి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారి. అనంతరం ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న 15 మంది యువకులు రక్తదానం చేశారు. వీరికి ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి, హెచ్‌ఒడి డాక్టర్ వరలక్ష్మి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో రక్తనిధి మెడికల్ అధికారి డాక్టర్ రేవతి, వైద్యులు, రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం కార్నర్

అదుపు తప్పిన కంటైనర్ లారీ

- తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-నందలూరు



బోల్తాపడ్డ కంటైనర్‌లారీ

కడప-చెన్నై జాతీయ రహదారిలోని తహశీల్దార్ కార్యాలయ మలుపు వద్ద శనివారం తెల్లవారుజామున చెన్నై నుంచి మహారాష్ట్రకు టైర్ల లోడుతో వెళ్తున్న కంటైనర్ లారీ అదుపు తప్పి రోడ్డుపై పడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏమీ కాకపోవడంతో పెను ప్రమాదం తప్పి అందరు ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన విషయం తెలుసుకున్న ఎస్ఐ మహమ్మద్‌అబ్దుల్ జహీర్ హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి రోడ్డుపై పడిన కంటైనర్‌ను, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా అక్కడి నుంచి తీయించి వేశారు. కంటైనర్‌ను తొలగిస్తున్న సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

విష ద్రావణం తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ మృతి చెందడంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినట్లు హెడ్ కానిస్టేబుల్ చక్రవర్తి తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. మండలంలోని రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన రెడ్డివారి ప్రభాకర్ రెడ్డి భార్య రెడ్డివారి సుజాత (48)కు మానసిక స్థితి సరిగా లేక ఇంట్లో ఉండేదన్నారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో మానసిక వ్యాధితో బాధపడుతున్న రెడ్డివారి సుజాత ఇంట్లో ఉన్న గడ్డి మందును పొరపాటున తాగిన విషయం తెలుసుకున్న ఆమె భర్త వెంటనే ఈ సమాచారాన్ని వారి బంధువులకు తెలియజేసి, బాధితురాలని మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారన్నారు. అక్కడి వైద్యులు బాధితురాలికి అవసరమైన చికిత్సలు అందించి, మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించినట్లు తెలిపారు. బాధితురాలని చికిత్స కోసం రుయా ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అంది స్తుండగా శనివారం ఉదయం చికిత్స పొందుతూ సుజాత మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి మరిది రెడ్డివారి అశోక్‌రెడ్డి నిమ్మనపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎంపిపి కుటుంబ సభ్యులపై వాలంటీర్ దాడి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఎంపిపి, ఎంపిపి కుటుంబ సభ్యులపై వాలంటీర్ దాడిచేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..మండలంలోని బుచ్చిరెడ్డిగారిపల్లి వాలంటీర్‌గా పనిచేస్తున్న నరేష్ గ్రామ సమీపంలో గల ప్రభుత్వ స్థలంలో ఉన్న చెట్లను అక్రమంగా నరికి వేయడంతో సంబంధిత అధికారులకు వాలంటీరుపై ఎంపిపి లక్ష్మీనరసమ్మ ఫిర్యాదు చేశారు. తనపై ఫిర్యాదు చేశారని కోపంతో కక్షగట్టి దారి కాచి లక్ష్మీనరసమ్మ, అతని కుటుంబ సభ్యులపై వాలంటీర్ దాడి చేసి గాయపరిచాడని చెప్పారు. గాయపడిన వారిని హుటాహుటినా బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి గ్రామస్తులు తరలించారని పేర్కొన్నారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రజా ప్రతినిధులకే రక్షణ లేకపోవడంతో సామాన్య ప్రజలకు ఏ విధంగా రక్షణ కల్పిస్తారంటూ ఎంపిపి ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసిన వాలంటీరుపై తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఎంపిపి భర్త నరసింహులు డిమాండ్ చేశారు. ఎంపిపి ఇచ్చిన ఫిర్యాదుతో వాలంటీర్ నరేష్‌తోపాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు సిఐ వెల్లడించారు.